# సీతమ్మ వాకిటా !

మా పెద్దమ్మ శ్రీమతి అమ్మనమంచి సుబ్బమ్మగారు ఈ క్రింది పాట పాడేవారు. ఆవిడ గొంతు చాలా శ్రావ్యంగా ఉంటుంది. మా ఇళ్ళల్లో శుభకార్యాలకి ఏవైనా పాటలు పాడాలంటే ఆవిడ పాడాల్సిందే. అవి ఏవన్నా కానివ్వండి - పెళ్ళి పాటలు, మంగళహారతి పాటలు - అబ్బో ఎన్ని అని చెప్పాలి - వాటిలో ఆవిడ మంచి దిట్ట. సరే ఇక ఉపోద్ఘాతం ఆపి ఆవిడ పాడే, ఆవిడకిష్టమయిన ఒక పాట ఇదిగో...

సీతమ్మ వాకిటా సిరిమల్లె చెట్టు
సిరిమల్లె చెట్టేమొ చితకపూసింది
చెట్టు కదలాకుండ కొమ్మ వంచండి
కొమ్మ విరగాకుండా పూలు కొయ్యండి
కోసినా పూలన్ని సీతకివ్వండి
తీసుకో సీతమ్మా రాముడంపేడు
దొడ్డి గుమ్మంలోన దొంగలున్నారు
దాచుకో సీతమ్మ దాచుకోవమ్మ
దాచుకోకుంటేను దోచుకుంటారు

Keywords: sItamma vAkiTA sirimalle cheTTu, sIta rAma, siri malle, malle puvvu cheTTu, ammanamanchi



PDF created with pdfFactory trial version www.pdffactory.com